క్లుప్తంగా

ట్రాక్టర్ సీజ్



పోలీసు స్టేషన్‌లో సీజ్ చేసిన ట్రాక్టర్

బనగానపల్లె: స్థానిక గ్రామ పంచాయతీ ప్రాంగణంలో ఉద్దేశ పూర్వకంగా గతనెల 28న రాత్రి 7 గంటల సమయంలో దుర్వాసన వెలకొన్న చెత్తను ట్రాక్టర్‌తో తీసుకొచ్చి వేశారు. దర్యాప్తు చేసిన పోలీసులు ట్రాక్టర్‌ను శనివారం సీజ్ చేశారు. పట్టణ టీడీపీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డికి చెందినదిగా గుర్తించడంతోపాటు ముగ్గురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామిరెడ్డి తెలిపారు. ట్రాక్టర్‌లో దుర్వాసన చెత్తను తీసుకొచ్చిన ఎర్రగుడి గ్రామానికి చెందిన వెంకట సుబ్బారెడ్డి, బనగానపల్లె పట్టణానికి చెందిన కృష్ణమూర్తి, నీలి చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేశామన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపితే జరిమానా

బేతంచెర్ల: ఫర్టిలైజర్, పెస్టిసీడ్స్ దుకాణాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపితే జరిమానా విధిస్తామని ఇంటర్నల్ స్క్వాడ్ ఆత్మకూర్ ఏడీ ఆంజనేయ హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని ఆర్ ఎస్ రంగాపురం గ్రామంలో విత్తన దుకాణాలను ఏఓ కిరన్ కుమార్‌తో కలిసి తనిఖీ చేశారు. లైసెన్సులు లేకున్నా, అధిక ధరలకు విక్రయాలు జరిపినా చర్యలు తప్పవన్నారు. రికార్డులు చూపని 78 కేజీల సద్ద విత్తనాల అమ్మకాలు నిలిపేసినట్లు ఏఓ తెలిపారు.

ఇన్సూరెన్స్ రంగంలో ఉచిత శిక్షణ

డోన్ టౌన్ : గ్రామీణ యువతకు ఇన్సురెన్స్ రంగంలో ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగవకాశాలు కల్పిస్తున్నట్లు ఇక్కా లెర్నింగ్ పౌండేషన్ సంస్థ ప్రతి నిధి కిషోర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మన గ్రోమోర్ క్షేత్ర పరిధిలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సహకారంతో 10రోజుల పాటు ఉచిత భోజనం, హాస్టల్ వసతితో నిపుణలచే శిక్షణ ఇచ్చి రూ.18వేల జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 6వ తేది లోపల ఫేజ్-1 కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సన్మానం

అవుకు: పదోన్నతిపై బదిలీ అయిన మండల పరిధిలోని కొండమనాయునిపల్లె ఎంపీపీఎస్ స్కూల్‌లో పనిచేసిన ఉపాధ్యాయుడు సుదర్శన్‌ను శనివారం గ్రామపెద్దలు సన్మానించారు. సుదర్శన్, శివమ్మ దంపతులకు శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు నారాయణ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, శివారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు శివలక్ష్మి, దానమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇన్నర్‌వీల్ క్లబ్ నూతన అధ్యక్షురాలిగా శాలిని

డోన్ టౌన్ : ఇన్నర్‌వీల్ క్లబ్ నూతన అధ్యక్షురాలుగా కోట్రికె శాలిని ప్రకాష్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక రోటరీ క్లబ్‌లో శనివారం జరిగిన క్లబ్ సభ్యుల సమావేశంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పాల్గొన్నారు.అనంతరం కోట్రికె శాలిని ప్రకాష్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో క్లబ్ పీడీసీ సభ్యులు రాజా సుజాత, కార్యదర్శి శాంతి, సభ్యులు శకుంతల, సుమిత్ర రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

108 ఈఎంటీకి పురస్కారం



పురస్కారాన్ని అందుంటుకుంటున్న జనార్దన్ రెడ్డి

అవుకు: స్థానిక 108 అంబులెన్స్‌లో ఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషన్) జనార్దన్ రెడ్డికి అరబిందో సంస్థ శనివారం ఉత్తమ పురష్కారాన్ని అందజేసింది. ఇటీవల అవుకు బోటింగ్ ఘటనలో ఎంతో సమయస్పూర్తితో ఒక చిన్నారి ప్రాణాలను కాపాడినందుకు అరబిందో సంస్థ మూడవ వార్షికోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లా 108 డీఎం గైబువలీ, 104 డీఎం రఫీ ఉత్తమ పురష్కారాన్ని జనార్ధన్ రెడ్డికి అందజేశారు.

ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ కేసు

బేతంచెర్ల: మండల పరిధిలోని కొమ్మూరి కొట్టాల గ్రామానికి చెందిన ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివ శంకర్ నాయక్ శనివారం తెలిపారు. గ్రామానికి చెందిన సప్పపోగు రాజగోపాల్‌ను పొలం రస్తా విషయంలో గొడవ పెట్టుకొని అదే గ్రామానికి చెందిన కొమ్మూరు మధు శేఖర్, రవికుమార్, మద్దయ్య కులం పేరుతో దూషించారు. బాధితుడు ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థినికి అభినందన

కోవెలకుంట్ల: ఐఐటీలో సీటు సాధించిన పట్టణానికి చెందిన నారాయణరెడ్డి, రామతులసి కుమార్తె జయంతిని శనివారం ప్రకృతి పీఠం అధ్యక్షుడు, రిటైర్డ్ లైబ్రేరియన్ పల్లె నరసింహారెడ్డి అభినందించారు. పట్టుదల, క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

అర్హతే ప్రామాణికం

- సాంకేతిక సమస్యలతో లబ్ధి పొందని అర్హులను గుర్తించేందుకే 'జగనన్న సురక్ష'
- సమస్యలను అధికారులు, వలంటీర్ల దృష్టికి తేవాలి
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, అధికారులు

సంజామల: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేసి ప్రతి పేదకు న్యాయం చేయడమే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. సాంకేతిక, ఇతర కారణాల మూలంగా లబ్ధిపొందని పేదలను గుర్తించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఆ దిశగా మిగిలిపోయిన అర్హులను గుర్తించేందుకు అధికారయంత్రాంగం జల్లెడ పడుతుందన్నారు. ఎక్కువ శాతం ధ్రువత్రాల సమస్యను గుర్తించినందున ఉచితంగా అందజేస్తున్నామని, సమస్యను అధికారులు, వలంటీర్ల దృష్టికి తీసుకెళ్లి అర్హత పొందాలని పేదలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మండల కేంద్రం సంజామల ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గుండం సూర్య ప్రకాష్ రెడ్డి, ఎంపీపీ పోచా రమాదేవి, వైస్ ఎంపీపీ చిన్నబాబు, స్పెషల్ ఆఫీసర్ వెంకట శివ, తహసీల్దార్ మల్లికార్జునరావు, ఎంపీడీఓ నాగ కుమార్ తదితరులతో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదు గా 103 మందికి వివిధ ధ్రువీకరణ పత్రాలను పేదలకు అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని ప్రభుత్వ పాలన తీరుపై ప్రజలను అడిగ్గా ప్రతిఒక్కరూ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. వైస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజాసంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత నిస్తుందన్నారు. అన్ని సామాజికవర్గాలకు న్యాయం చేకూరేవిధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. ప్రజల వద్దకే పాలన సాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వాదించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌ఛార్జి సుధాకర్ రెడ్డి, ఏవో విజయ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ అనిల్, ఏపీఓ ప్రకాష్ రావు, ఏపీఎం శేఖర్ వ్య వసాయ మండలఅధికారి సుధాకర్‌రెడ్డి, ముచ్చల పురి సర్పంచ్ అసద్ అలీఖాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు అనిపి నాగిరెడ్డి, శివరాం రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి,వెంకటేశ్వర రెడి పాల్గొన్నారు.

జగనన్న సురక్ష.. పేదలకు వరం

బనగానపల్లెరూరల్: జగనన్న సురక్ష పేదలకు వరం లాంటిదని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్, బనగానపల్లె నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని యాగంటిపల్లె, పాతపాడు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. సాంకేంతిక సమస్యల మూలంగా అందని పేదలను గుర్తించేందుకు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్లవద్దకు వెళ్లి వివరాలు సేకరించి, ఉచితంగా సరిఫికెట్లను అందజేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ గుండం నాగేశ్వరరెడ్డి, యాగంటిపల్లె గ్రామ వ్యవసాయసలహా మండలి చైర్మన్ బండి బ్రహ్మానందరెడ్డి, ఆర్ఐ రాఘవేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి

అవుకు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మీ అన్నారు. అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డితో కలిసి శింగనపల్లె గ్రామంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలను పొందాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ముక్కమళ్ల పుల్లారెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఈఓఆర్డీ రామక్రిష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి శ్రీను, సచివాలయ మండల కన్వీనర్ తల్లం సుబ్రహ్మణ్యం, నాయకులు చల్లా విక్రాంత్ రెడ్డి, చల్లా చరణ్ రెడ్డి, చల్లా చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

వలంటరీ వ్యవస్థ సేవలు అద్భుతం



గత తెలుగు దేశ ప్రభుత్వంలో పింఛన్ నగదు తీసుకోవాలంటే కొన్ని రోజులు గడిచేది. గంటలు గంటలు లైన్లో నిలబడి ఉండేవాళ్లం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వలంటీర్లు అద్భుతమైన సేవలు అందిస్తున్నారు. 1వ తేదీ ఉదయాన్నే వలంటరీ మా ఇంటి దగ్గరికి వచ్చి పింఛన్ అందజేస్తున్నాడు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. – జయమ్మ, సంజామల

సచివాలయాల సేవలు అమోఘం



నేను డిగ్రీ చదువుతున్న సమయంలో ఇన్‌కం, క్యాస్ట్ సర్టిఫికెట్ తెచ్చుకోవాలంటే చాలా కష్టంగా ఉండేది. అధికారులు చుట్టూ తిరుగుతేగాని సర్టిఫికెట్ వచ్చేది కాదు. అయితే జగన్ మోహన్ రెడ్డి సీఎం అయిన తర్వాత అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థతో ఒక్కరోజులోనే ధ్రువీకరణ పత్రాలు వస్తున్నాయి. సచివాలయాల సేవలు అమోఘం. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అద్భుతం. – రహీమ్‌బాషా, సంజామల

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి



కుంచెపు నాగేంద్రకు కుల ధ్రువీకరణ పత్రాన్ని అందిస్తున్న జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందాలనేది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారు ఎవరూ ఉండకూడదనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారని చెప్పారు. శనివారం బందార్లపల్లె సచివాలయం ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జెడ్పీ చైర్మన్ ప్రారంభించారు. ఈసందర్భంగా 432 మందికి కుల, ఆదాయ, డెత్, మ్యారేజ్ తదితర సర్టిఫికెట్లను జెడ్పీ చైర్మన్ అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11 రకాల సర్వీసులు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామన్నారు. గతంలో ఏచిన్న పనైనా మండల కేంద్రాలకు ఒకటికి రెండు సార్లు తిరుగాల్సి వచ్చేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక సీఎం వైఎస్ జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చారన్నారు. జగన్ ప్రభుత్వం ఏవిధంగా ఉందో ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందని, ప్రజల వద్దకే పాలన సాగించేందుకు మరోమారు వైఎస్సార్‌సీపీని ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ యాతం స్వర్ణలత, తహసీల్దార్ దోనీ ఆల్‌ఫ్రెడ్, ఎంపీడీఓ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడు పేరం సత్యనారాయణరెడ్డి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు లాయర్ మహేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి, నాయకులు యాతం శివరామిరెడ్డి, రామచంద్రుడు, గంగిరెడ్డి, నాగమల్లేశ్వరరెడ్డి,రామాంజనేయులు,వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సంక్షేమ పథకాలు అందాలన్నదే లక్ష్యం

కోవెలకుంట్ల: అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందాలన్నదే జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని ఎంపీడీఓ రాధిక, తహసీల్దార్ పుష్పకుమారి అన్నారు. శనివారం మండలంలోని భీమునిపాడు గ్రామ సచివాలయ ఆవరణలో జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. కంపమల్ల, భీమునిపాడు గ్రామాల్లో అన్ని అర్హతలు ఉండి ఇప్పటి వరకు వివిధ సంక్షేమ పథకాలు వర్తించని లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో సంక్షేమ పథకాలు, వివిధ ధృవీకరణ పత్రాలకోసం అందిన దరఖాస్తులను పరిశీలించి నెల రోజుల్లో వారికి పథకాలు వర్తింపచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు లోకేశ్వరరెడ్డి, ప్రదీప్‌కుమార్, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, జిల్లా న్యాయ విభాగ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, వీరారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

చాలా సంతోషంగా ఉంది



వలంటీర్ మాఇంటి వద్దకు వచ్చి సర్టిఫికెట్ల కోసం పేరు రాసు కొని జిరాక్స్ కాపీలు తీసుకెళ్లాడు. ఆదాయ, కుల సర్టిఫికెట్లు పైసా తీసుకోకుండా ఉచితంగా ఇచ్చారు. చాలా సంతోషంగా ఉంది. 2019లో వైఎస్ఆర్ చేయూత కోసం మీ సేవలో తీసుకున్నాను. ఇప్పుడు ఎక్కడికి పోకుండానే సులభంగా ఇచ్చారు. సేవలు అభినందనీయం. – బాలక్క,బందార్లపల్లె

ఇంత త్వరగా వస్తాదని ఊహించలేదు



సీఎం వైఎస్ జగన్ జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్టిఫికెట్లు ఇస్తున్నారని తెలియడంతో వలంటీర్ ద్వారా మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం రిజిష్టర్ చేసుకున్నా. మామూలుగా మ్యారేజ్ సర్టిఫికెట్ రావాలంటే మూడు నెలల పడుతుంది. ఎప్పుడో వస్తుందిలే అనుకున్నా...ఇంత త్వరగా వస్తుందని ఊహించలేదు. పైగా ఉచితంగా అందించడం సంతోషకరం. – మిద్దె రారాజు, బందార్లపల్లె

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి



ఆదాయ ధృవీకరణ పత్రం అందజేస్తున్న అధికారులు, నాయకులు

ప్యాపిలి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యులు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి సూచించారు. పట్టణంలోని గ్రామ సచివాలయాల్లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ధృవీకరణ పత్రాలను ప్రజలకు ఉచితంగా అందజేశారు. నోడల్ అధికారి సత్యనారాయణ, తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ, సర్పంచ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సై సీఎం రాకేశ్, డిప్యూటీ తహసీల్దార్ మారుతి, ఉప సర్పంచ్ గడ్డం భువనేశ్వర్ రెడ్డి, ఏఓ రాజేశ్, ఏపీఓ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం



మహిళలకు ధ్రువ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ, అధికారులు

బేతంచెర్ల: అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే కాకుండా ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి జగనన్న సురక్ష కార్యక్రమానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, ఐసీడీఎస్ పీడీ నిర్మల, వాల్మీకి ఫెడరేషన్ డైరక్టర్ మురళీకృష్ణ, సర్పంచ్ ఏస్తేరమ్మ, ఉప సర్పంచ్ మమత అన్నారు. శనివారం మండలపరిధిలోని సిమెంట్ నగర్ గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం తహసీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, ఎంపీడీఓ వెంగన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఇందిర, వైఎస్సార్‌సీపీ నాయకులు యాకోబ్, తిరుమలేశ్వర్‌రెడ్డి, సత్యం, నాగ శంకర్, జాకబ్, గిడ్డయ్య, జేమ్స్, వన్నూర్ బాషా, నాగేశ్వరరావు, ఎద్దులన్న పాల్గొన్నారు.

రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన



రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జిని ప్రారంభిస్తున్న మంతురలు బుగ్గన, ఆదిమూలపు సురేష్, ఎంపీ పోచా

డోన్ : పట్టణ నడిబొడ్డున నంద్యాల, కర్నూలు రైల్వే గేట్ల కింద కొత్తపేట – కొండపేట, చిగురుమానుపేటలను కలుపుతూ చేపట్టనున్న రైల్వే అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, మున్సిపల్ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే కొండపేట, కొత్తపేటలతో పాటు రెండు గేట్ల మధ్యన ఉన్న పాతపేట ప్రాంతాలకు ప్రజల రాకపోకలకు సులువుగా, సురక్షితంగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ప్రజల చిరకాల వాంఛ తీరనుందని చెప్పారు.

మున్సిపల్ పరిపాలన భవనం ప్రారంభం

రూ.6కోట్లతో రైల్వే స్టేషన్ బుగ్గన మార్గ్‌లో అత్యంత ఆధునిక వసతులతో నిర్మించిన మున్సిపల్ పరిపాలన భవనాన్ని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డితో కలిసి మున్సిపల్ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రారంభించారు. ముందుగా చైర్మన్ సప్తశైల రాజేష్‌తో పాటు వైస్‌చైర్మన్‌లు, కౌన్సిలర్లు మంత్రులకు స్వాగతం పలికారు. అనంతరం నూతన భవనంలోని చైర్‌లో చైర్మన్ ఆశీనులుగా వించి మంత్రులు సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రులకు పాలకవర్గ సభ్యులు జ్ఞాపికలను బహూకరించారు. కార్యక్రమంలో మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములు, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ కోటేశ్వర రావ్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నకేశవయ్య గౌడ్, ఆర్అండ్‌బి ఎస్ఈ శ్రీధర్‌రెడ్డి, డీఈ ప్రసాద్‌రెడ్డి, ఏఈ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజ్‌కుమార్, ప్యాపిలి మాజీ జెడ్పీటీసీ దిలీప్ చక్రవర్తి, బేతంచెర్ల మున్సిల్ చైర్మన్ చలంరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, మాజీ చైర్మన్లు, బోరెడ్డి పుల్లారెడ్డి, రామచంద్రుడు, మద్దిలేటిస్వామి దేవస్థానం చైర్మన్ రామచంద్రుడు, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కోట్రికె హరికిషన్, జాకీర్ హుసేన్, సింగిల్ విండో అధక్షుడు కొట్రాయి తిరుమలరెడ్డి, పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు పోస్టు ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు, చిన్నపూజర్ల రామచంద్రారెడ్డి, కమతం భాస్కర్ రెడ్డి దినేష్‌గౌడ్, మల్యాల శ్రీను,ఆర్ఇ రాజవర్ధన్, కురుకుందు హరి పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరిన 40 కుటుంబాలు



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరిన గుమ్మకొండ గ్రాముస్థులతో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

డోన్ టౌన్ : మండల పరిధిలోని గుమ్మకొండకు చెందిన టీడీపీ మద్దతుదారులు 40 కుటుంబాలు శనివారం వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గడ్డం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన కుమ్మరి శంకర్, కుమ్మరి సోమేష్, ఉడుత సుంకన్న, కుమ్మరి రామలింగం, ఉప్పరి సుధాకర్, ఉప్పరి గంగులు, ఉప్పరి రామాంజీ, వడ్డే యుగంధర్, వలి, బడేసాబ్, చిన్నమద్ది భీముడు, హరిజన బుడ్డ గంగన్న, హరిజన పెద్ద గంగన్న, హరిజన వెంకట్రాముడు, హరిజన రఘు, గంగాధర్, పెద్ద గంగాధర్, దుబ్బ గంగణ్ణ, సోట్టమ్మ, సుంకన్న, సురేంద్ర, బావయ్య, సంజీవ, గరక మాదన్న, బుగ్గన్న, దేవర బండ లక్ష్మన్న, రాఘవేంద్ర, చంద్ర,బాలు, మాధవ స్వామి తదితరులకు మంత్రి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చేస్తున్న నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులమై టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరామని గుమ్మకొండ గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రమీట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, గుమ్మకొండ వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ చిన్న హనుమన్న, సామల రంగస్వామి, కొండొల్ల మధు, వెంకట్రాముడు, సుధాకర్, గోపాల్, మాజీ ప్రెసిడెంట్ రామడు తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి భూమి పూజ



భూమి పూజలో పాల్గొన్న నాయకులు

కోవెలకుంట్ల: మండలంలోని అమడాల- బిజనవేముల గ్రామాల మధ్యలో జుర్రేరు వాగుపై రూ. 20 లక్షలతో చేపట్టిన వంతెన నిర్మాణ పనులకు శనివారం భూమి పూజ నిర్వహించారు. జుర్రేరువాగుపై వంతెన లేకపోవడంతో ఏళ్ల తరబడి అమడాల, బిజనవేముల, వెలగటూరు, పెద్దకొప్పెర్ల, చిన్నకొప్పెర్ల, వల్లంపాడు, లింగాల గ్రామాల ప్రజలు వాగు దాటేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో గ్రామస్తులు సమస్యను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వాగుపై వంతెన నిర్మాణానికి రూ. 20 లక్షల నిధులు మంజూరు చేయించారు. సర్పంచ్ బాలమద్దిలేటి ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ భీమిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, వెలగటూరు సర్పంచ్ ఎల్వీ సుధాకర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ చెంచయ్య, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి బోయ శంకరయ్య, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, పుల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి అన్వర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.

ఠంచన్‌గా పింఛన్



హిమెపోలియతో బాధపడుతున్న ప్రణీత్‌కు రూ. 10 వేల పింఛన్ అందజేస్తున్న ఎంపీపీ

కోవెలకుంట్ల:'వైఎస్సార్ పింఛన్ కానుక' పథకం లబ్ధిదాలకు ఒకటవ తేదీన నగదు ఠంచన్‌గా అందింది. కోవెలకుంట్ల మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లోని 12 గ్రామ సచివాలయాల పరిధిలో ఈ నెలకు సంబంధించి 5,821 వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ, చేనేత తదితర పింఛన్లు ఉన్నాయి. తొలిరోజు శనివారం ఆయా గ్రామ వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి 4,320మందికి అందజేసి 74శాతం సాధించినట్లు ఎంపీడీఓ రాధిక పేర్కొన్నారు.

కొలిమిగుండ్ల: తెల్లగా తెలవారక ముందే వలంటీర్లు గ్రామాల్లో లబ్ధిదారులను నిద్ర లేపి చిరునవ్వుతో పింఛన్ సొమ్ము అందిస్తున్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా ఒకటవ తేదీనే పింఛన్ టంఛన్‌గా అవ్వాతాతల మోములో చిరునవ్వులు కనిపిస్తున్నాయి. శనివారం మండల వ్యాప్తంగా 16 గ్రామ సచివాలయాల పరిధిలో వలంటీర్లు తెల్లవారు జామున 5గంటల నుంచే పింఛన్ పంపిణీ ప్రారంభించారు.

సంజామల: మండల పరిధిలోని ముక్కమల్లలో ఎంపీపీ పోచా రమాదేవి డీఎంఓ పింఛన్ శనివారం పంపిణీ చేశారు. వలంటరీ మహబుబ్ బాషా ఆధ్వర్యంలో హిమెపోలియతో బాధ పడుతున్న బోయ మహేష్ కుమారుడు బోయ ప్రణీత్‌కు రూ.10వేలను మాజీ సర్పంచ్ వెంకట రామిరెడ్డితో కలిసి ఎంపీపీ అందజేశారు.

బనగానపల్లెరూరల్: మండలంలో వైఎస్సార్‌పింఛన్ కానుక శనివారం తెల్లవారు జాము నుంచే ప్రారంభం అయింది. మండలం లో పలు రకాల పింఛన్ల మొత్తం 12,357 మంది ఉండగా శనివారం రాత్రికి 95 శాతం మందికి పంపిణి పూర్తి చేసినట్లు ఎంపీడీఓ శివరామయ్య తెలిపారు.

యువకుడు అదృశ్యం... కేసు నమోదు

బేతంచెర్ల: మండల పరిధిలోని గూటుపల్లెకు చెందిన షేక్ హుసేన్ బాషా అదృశ్యం అయ్యాడని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ ఆశ్రయించారు. గత నెల 18న షేక్ హుసేన్ బాషా ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకి కోసం గాలించినా ఎక్కడ కన్పించలేదు. అన్న షేక్ జాఫర్ హుస్సేన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖరప్ప శనివారం తెలిపారు.

వేర్వేరు సంఘటనలలో ఇద్దరిపై దాడి

డోన్ టౌన్ : వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరిపై దాడి జరిగిన సంఘటనలు శనివారం వెలుగులోకి వచ్చాయి. పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న లోటస్ లాడ్జి వద్ద గత నెల 29వ తేది రాత్రి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శీలం భాస్కర్‌నాయుడిపై గుర్తు తెలియని వ్యక్తులు ముగ్గురు దాడి చేసి మెడలో ఉన్న బంగారు గొలుసు లాక్కెల్లినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాధులో పెర్కోన్నారు.

యాదవ కులస్తునిపై తెలుగు దేశం నాయకుల దాడి

స్థానిక ఎంకే టౌన్ షిప్ బాగస్వామి, టీడీపీకి చెందిన మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, ఆయన సోదరుడు సినీ నిర్మాత మహేష్ ఖన్నాతోపాటు బంధువు రామయ్యగౌడ్ వెంకటనాయునిపల్లెకి చెందిన రిటైర్డు ఉద్యోగి గోల్ల రాముడిపై శనివారం దాడి చేశారు. ఈ మేరకు ఆయన పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. భూ వివాదంలో తనకు అనుకూలంగా కోర్టు తీర్పు రావడంతో జీర్ణించుకోలేక తనపై టీడీపీ నాయకులైన మలిచెట్ల కుటింబీకులు హత్యాయత్నం చేశారని రాముడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

రక్తదానంతో గుండె పోటు నివారించుకోవచ్చు

బనగానపల్లెరూరల్: రక్తదానంతో ఆరోగ్యవంతంగా ఉండడంతో పాటు గుండె పోటును నివారించుకోవచ్చని బనగానపల్లె ఏరియా ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సహకారంతో డాక్టర్ డే సందర్భంగా రక్తదానం శిబిరం జరిగింది. కార్యక్రమంలో వైద్యులు లలిత, ఉమాదేవి, శ్రీలక్ష్మీ, వెంకటేష్, ల్యాబ్ టెక్నిషియన్ షేక్షావలి, చంద్ర పాల్గొన్నారు.

డోన్ టౌన్ : డాక్టర్స్ డే ని పురష్కరించుకొని శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో కలిసి సూపరిడెంట్ డాక్టర మహ్మద్ హనీప్ కేక్ కట్ చేసి ఒక్కరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో గైనకాలజిస్ట్ విభాగం అధిపతి డాక్టర్ రమ్యశిల్ప, వైద్యులు అపర్ణ, కళ్యాణ్, మాధవి,అనురాధ,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

డోన్ : డాక్టర్స్ డేను పురస్కరించుకొని శనివారం రోటరీక్లబ్ ఆవరణలో ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హనీఫ్, సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ రమ్యశిల్ప, ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ మాధవి, నవ్య హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డిని రోటరీక్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. రోటరీక్లబ్ నూత న అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, కార్యదర్శి నాయక్ పాల్గొన్నారు.

సంజామల: మండల పరిధిలోని నొస్సం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గండికోట చారిటబుల్ ట్రస్ట్ జమ్మలమడుగు చైర్మన్, రైతు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నొస్సం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్‌లు ప్రియాంక, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ అశోక్‌ను సన్మానించారు. కార్యక్రమంలో పెట్నాడు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాసులు, రిటైర్డ్ హెడ్‌మాస్టర్ బాషా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలే మెచ్చుకుంటున్నారు



సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని,జెడ్పీచైర్మన్ పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలు మెచ్చుకుంటున్నారని, ప్రతి పక్షాలు మాత్రం రాజకీయంగా మనుగడకు అసత్యారోపణలు చేస్తున్నాయని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. నందిపాడులో శనివారం నిర్వహిచిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్‌కు నాయకులు ఘనస్వాగతం పలికారు. రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన వివిధ రకాల సంక్షేమ పథకాల గురించి వివరించి బుక్‌లెట్‌లు అందించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గుర్విరెడ్డి, గ్రామ నాయకులు నాగేశ్వరరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, రాఘవ రెడ్డి, విష్ణు, శ్రీనివాసులరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు అంబటి గుర్విరెడ్డి పాల్గొన్నారు.